# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు




## విద్యుత్, విత్తన చట్టాలు రైతంగా మనుగడకు ముప్పు

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగారెడ్డి

2 లో


సంపుటి : 01 | సంచిక : 152 | వరంగల్ | శనివారం, 28 ఫిబ్రవరి 2026 | పేజీలు : 02


# రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- రేషన్ షాప్ లో నిల్వ ఉన్న దొడ్డు బియ్యం ను ప్రభుత్వం పట్టించుకోవాలి
- డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రమేష్ బాబు



**పాలకుర్తి వాణి , పెద్దపల్లి :** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రేషన్ డీలర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ రేషన్ డీలర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రమేష్ బాబు ప్రభుత్వం డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం, రాష్ట్ర కార్యవర్గం సమావేశం శుక్రవారం సిరి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రమేష్ బాబు హాజరై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర కమిషన్ల పేరుతో కాలయాపన చేయకుండా ఒకే కమిషన్ చెల్లించే విధంగా ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలన్నారు. గత ఏడాది నుంచి రేషన్ షాపులో నిల్వ ఉన్న దొడ్డి బియ్యమును ప్రభుత్వం వెనుకకు తీసుకు వెళ్లాలని, నిల్వ ఉన్న దొడ్డి బియ్యంతో సన్న బియ్యానికి పురుగులు పట్టి రేషన్ లబ్ధిదారులతో ప్రతి నెల డీలర్లు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా నిలువున్న దొడ్డి బియాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసుకోవాలని ఆయన అన్నారు. రేషన్ డీలర్లకు గౌరవేతనం చెల్లించాలని, రేషన్ షాపులను మినీ సూపర్ మార్కెట్లుగా గుర్తించి, తక్కువ ధరలకే నిత్యవసర సరుకులు అందుబాటులోకి తేవాలని అన్నారు. డీలర్లకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, మరణించిన డీలర్ల కుటుంబానికి ప్రభుత్వం 20 లక్షలు పర్యారం చెల్లించాలని కోరారు. హైదరాబాదులో రేషన్ భవనం నిర్మాణ కొరకు కేటాయించాలని, అర్హతను బట్టి డీలర్లకు పదోన్నత్పత్తులు కల్పించాలని భత్తుల రమేష్ బాబు ప్రభుత్వాన్ని కోరారు. తొలుత నూతన కార్యవర్గానికి అధ్యక్షునిగా మద్దెల నరసయ్య, ప్రధాన కార్యదర్శి గా దొక్కెన తిరుపతి గౌడ్, ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో నాయకులు హనుమండ్ల ఊక శేఖర్ రావు, చిలక గాని మోహన్, పోతరాజు రమేష్, భానుచంద్రరావు, వెంకన్న, భాస్కర్ రెడ్డి , సందీప్, నాగభూషణం పాల్గొన్నారు.



# పాలకుర్తి ప్రజల కోసం దయన్న

**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం విసునూరు గ్రామంలో NECC సహకారంతో ఎగ్ కార్ట్ లను మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు పంపిణీ చేశారు. స్వయం ఉపాధి కోసం చూసే వారికి ఆసరాగా మాజీ మంత్రి ఎర్రబెల్లి పాలకుర్తి నియోజకవర్గానికి ఎగ్ కార్ట్ లు కావాలి అని NECC చైర్ పర్సన్ అనురాధ దేశాయ్ ని సంప్రదించగా వారు వెంటనే స్పందించారు. నియోజకవర్గం మొత్తంగా సుమారు 110 ఎగ్ కార్టులు పంపిణీ చేశారు. అడగగానే ఎగ్ కార్ట్ లు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రతీ ఒక్కరు ప్రతీ రోజు పోషక విలువలు ఉన్న కోడిగుడ్డు తిని ఆరోగ్యం గా ఉండాలి అన్నారు. అనంతరం మాజీ ఎంపిటిసి యాకయ్య కుటుంబ సభ్యులు పరామర్శించారు. శ్రీనివాసరావు, నవీన్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





# విద్యుత్, విత్తన చట్టాలు రైతాంగా మన మనుగాడకు ముప్పు

■ **తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగారెడ్డి**

**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** అమెరికా సామ్రాజ్యవాదం భారతదేశనికి తీవ్ర హాని చేస్తుందని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చేతకానితనం వల్ల దేశ మార్కెట్ను కబలించేందుకు అమెరికా ప్రయత్నిస్తుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి జంగారెడ్డి అన్నారు. శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం జనగాం జిల్లా మూడో మహాసభలు శ్రీ సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ మహాసభకు అధ్యక్షవర్గంగా రాపర్తి సోమయ్య, మాచర్ల సారయ్య, రామావత్ మిట్యా నాయక్, బచ్చు శ్రీలత అధ్యక్షత వహించారు. జంగారెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు ముఖ్య అతిథిగా హాజరై పాల్గొని మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం రైతాంగ ప్రయోజనాలను అమరికకు తాకట్టు పెట్టిందని విమర్శించారు. విత్తన చట్టం విషయంలో అమెరికాతో లాలూచీ పడటం సిగ్గుచేటు అన్నారు. ప్రపంచాన్ని ట్రంప్ బెదిస్తున్నాడని, భారత్పై ఆంక్షలు విధిస్తున్నాడని, అమెరికా ఉత్పత్తులను ఇక్కడ అడ్డుకున్నందుకు 25% జరిమాన వేశాడని, మనం అక్కడ వస్తువులు అమ్ముకోవాలంటే మరో 25% సుంకాల విధిస్తున్నాడని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యచందు నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు రమేష్, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎదునూరి మదర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల సోమన్న, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి సోమసత్యం, రైతు సంఘం నాయకులు బెల్లంకొండ వెంకటేష్, నక్క యాకయ్య, పయ్యావుల బిక్షపతి * తదితరులు పాల్గొన్నారు.



## గూడూరు లో ప్రతి గురువారం అంగడి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో గల అంబేద్కర్ చౌరస్తా వద్ద ఈనెల 5వ తేదీన వారాంతపు సంత ఏర్పాటు చేయనున్నట్లు సర్పంచ్ మాచర్ల స్వరూప, పాలకవర్గ సభ్యులు తెలిపారు. కూరగాయలు, చాపలు, కిరాణా సరుకులు, బట్టలు వంటి ప్రజల నిత్యవసర వస్తువుల కొనుగోలు కొరకు అంగడి ప్రారంభిస్తున్నట్టు ఆమె అన్నారు.ఈ సదవకాశాన్ని గూడూరు పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగపరచుకోగలరని తెలిపారు.ఈ అంగడి లో కొనుగోలుదారులు, అమ్మకం దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

## ఎస్సై లింగారెడ్డి చిత్రానికి పాలాభిషేకం

**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి :** గత 42 సంవత్సరాలుగా పోలీస్ డిపార్ట్మెంట్ లో విశేష సేవలందించి పదవి విరమణ చేయనున్న పాలకుర్తి ఎస్ఐ యం.లింగారెడ్డిపై యువకులు అభిమానాన్ని చాటుకున్నారు. రాజీవ్ చౌరస్తా , బస్టాండ్ లలో భారీ ఫ్లెక్సీలు, కటౌట్ లు ఏర్పాటు చేసి పాలభిషేకం చేశారు. లింగారెడ్డి ఉన్నతాధికారుల చేతుల మీదుగా 150 రివార్డులు , పాలకుర్తి చౌరస్తా నుండి బస్ స్టాండ్ కు బస్ లను తరలించి ప్రత్యేకతను చాటుకున్నారు. రోడ్ ప్రమాదాలను ఆరికట్టి, ప్రజలందరి మన్నెలను పొందారు. పదవి విరమణ చేయుచున్న ఎస్ఐ లింగారెడ్డికి యువకులు ఆయన శేష జీవితం సంతోషంగా సాగాలని కోరారు.




## లయన్స్ ఆధ్వర్యంలో గొడుగుల పంపిణీ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి అధ్యక్షులు చారగొండ్ల ప్రసాద్, వనిత గార్ల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఎండ తీవ్రతతో ఇబ్బందులు ఎదుర్కొంటూ తూపుడు బండ్లపై వ్యాపారం చేసుకుంటున్న చిరు వ్యాపారులకు ఉపశమనం కలిగించే ఉద్దేశంతో గొడుగులను అందజేశారు. ప్రస్తుత వేడిగాలులు ఎండ తీవ్రతను తట్టుకునే విధంగా నాణ్యమైన గొడుగులను పంపిణీ చేయడం ద్వారా చిన్న వ్యాపారులకు కొంతమేర రక్షణ కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా సేవా దృక్పథంతో సమాజంలోని బలహీన వర్గాలకు అండగా నిలవాలనే లయన్స్ క్లబ్ లక్ష్యాన్ని మరోసారి చాటిచెప్పింది. సేవా కార్యక్రమాల విషయంలో ఎప్పుడూ ముందుండే లయన్స్ క్లబ్, విద్య, వైద్యం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సంక్షేమ రంగాల్లో నిరంతరం సేవలందిస్తూ సమాజాభివృద్ధికి కృషి చేస్తోంది. అవసరమైన ప్రతి సందర్భంలో స్పందిస్తూ ప్రజల మధ్య విశ్వాసాన్ని సంపాదించుకుంది .ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్, కోశాధికారి పబ్బా సంతోష్,PZC నంగునూరి రవీందర్, అల్లాడి వెంకన్న, నాగమల్ల సోమన్న, అబ్బాస్ అలీ, పన్నీరు సారంగపాణి, రాపాక ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబానికి సాయం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని మల్లంపల్లి గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన తాళ్ల పెల్లి ప్రేమ్ కుమార్ కుటుంబానికి దాతలు అండగా నిలిచారు. క్రైస్తవ జన సమితి అధ్యక్షుడు డా.మాసారం ప్రేమ్ కుమార్ విజ్ఞప్తితో డాక్టర్ మేడి ఆనంద్ పాల్ (Sr.DGM, BEL, Army), మధురవాణి దంపతులు, ఇరుగంటి విజయకుమార్ బాధిత కుటుంబానికి 25 కిలోల రైస్, 5 కిలోల మంచి నూనె ఇతర సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు దేవమ్మ, పెద్ద యేసు, వినోద దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగారపు విజయ్ కుమార్, వంగాల సోమయ్య, తాళ్లపల్లి మధు, వంశీ తదితరులు ఉన్నారు.



## ఏకశిలా పబ్లిక్ స్కూల్లో ఘనంగా రోబో ఎగ్జిబిషన్

**జనగామ, పాలకుర్తి వాణి :** శుక్రవారం రోజున ఏకశిలా పబ్లిక్ స్కూల్ లో ROBO GENESIS 2026 కార్యక్రమం చాలా అద్భుతంగా నిర్వహించుకోవడం జరిగినది. ఈ రోబో ఎగ్జిబిషన్ లో జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లలు ప్రతినిత్యం సైన్సును నేర్చుకోవడమే కాకుండా నిత్యజీవితంలో ఆచరించాలని తాము చదువుకున్న పాఠశాలకు ముఖ్య అతిథిగా వచ్చేంత గొప్పవాళ్ళుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు సెల్ ఫోన్ వాడకంపై దృష్టి పెట్టకుండా పుస్తకాల మీద శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ లవ కుమార్ రెడ్డి, ప్రముఖ పాత్రికేయులు కన్న పరశురాములు, ట్రస్మా అధ్యక్షులు వెంకటరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341